

బీఆర్ఎస్‌లో చేరిన వృద్ధురాలికి గులాబీ కండువా కప్పుతున్న కోవలక్ష్మి



రెబ్బెన: కైర్‌గూడలో కోవ లక్ష్మిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వాంకిడి: రోహిణిగూడలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ముండే విమలాబాయి, నాయకులు

# గంగపుత్రుల సంక్షేమానికి కృషి

- జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి
- గంగపుత్ర సంఘం అధ్యక్షుడు భాను ప్రసాద్‌తో పాటు 500 మంది బీఆర్ఎస్‌లో చేరిక



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో ఉన్న జెండాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కోవలక్ష్మి

ఆసిఫాబాద్, నవంబర్5: గంగపుత్రుల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని జడ్పీ చైర్‌పర్సన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బక్క భానుప్రసాద్, పర్రె యాద గిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గంగపుత్ర ఆత్మీయ సమ్మేళనంలో కోవలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో 500ల మంది బీఆర్ఎస్ చేరారు. సంఘం ఏకగ్రీవంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం కోవ లక్ష్మి మాట్లాడుతూ,సీఎం కేసీఆర్ అధ్యక్షతన మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. జిల్లాలో ఒక్క సోసైటీ మాత్రమే ఉండేదాని కానీ ఇప్పుడు 69 సోసైటీ ఏర్పాటు కావడంతో ప్రభుత్వం సభ్యులకు సబ్సిడీపై ఫోర్ వీలర్, టూ విలర్ వాహనలతో పాటు అనేక రాయితీలు ఇచ్చిందని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేపలు అమ్ముకొని జీవనం గడిపేవారిని పట్టించుకులేందన్నారు. కానీ సీఎం కేసీఆర్ అన్ని కుల వృత్తులను అభివృద్ధి చేసేందుకు కృషి చేశారని తెలిపారు. చెరువుల్లో,ప్రాజెక్టులలో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడంతో ప్రస్తుతం వాటిపై జీవనం సాగిస్తూ ఆర్థికంగా ఎదిగారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్,మాజీ ఎఎంసీ చైర్మన్ చిలువేరు వెంకన్న,మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు అమన్, గంగ పుత్ర టౌన్ ప్రెసిడెంట్ సురేశ్,కార్యదర్శి యాదగిరి, శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చీలుకురి రవి, గాజర్ల శైలేందర్, నాయకులు కార్తీక్, శంకర్, ఖాసీం, సాయిలు, అన్సార్, సాజీద్, దత్తు గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**• మ్యానిఫెస్టోకు ఆకర్షితులై యువత చేరికలు**

ఆసిఫాబాద్, నవంబర్ 5 : మండలానికి చెందిన యువకులు సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై 150 మంది యువకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ, యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలోను ప్రభుత్వం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్ కొత్త విజన్‌తో ముందుకెళ్తున్నారని చెప్పారు. ఇది ఓర్వని కాంగ్రెస్, బీజేపీలు యువతను తప్పుదోవ పట్టించేందుకు రెచ్చగొడుతున్నారని, వారి మాటలు విని భవిష్యత్తును నాశానం చేసుకోవద్దని సూచించారు. రానున్న రోజుల్లో యువతకు మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ ,మాజీ ఎఎంసీ చైర్మన్ చిలువేరు వెంకన్న, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు అమన్, గంగపుత్ర టౌన్ ప్రెసిడెంట్ సురేశ్, కార్యదర్శి యాదగిరి,శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చీలుకురి రవి, గాజర్ల శైలేందర్, నాయకులు చందు, కార్తీక్, శంకర్, ఖాసీం, సాయిలు, అన్సార్, సాజీద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట: కోవలక్ష్మి**

ఆసిఫాబాద్,నవంబర్5: అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. పట్టణంలోని పెద్దవాగు తీరంలోని గౌస్‌–ఏ– పాక్ జెండాల వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ (జెండా పండుగ) వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ, తన గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, కో ఆప్షన్ సభ్యుడు అమన్, నాయకుడు కోవ సాయినాథ్, తన్వీర్, ఇర్ఫాన్, జావిద్, జాఫర్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**• రెబ్బెనలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

రెబ్బెన, నవంబర్ 5: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సర్కారు అమలు చేసిన పథకాలు, గెలిచిన తర్వాత చేసే పథకాల గురించి వివరిస్తూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి కి ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్‌ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, పోటు సుమలత, బోమ్మినేని అహల్యాదేవి, ఎంపీటీసీ పెసరి మధునయ్య, మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పర్లపల్లి వనజ, మాజీ వైస్ చైర్మన్ కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ నాయకులు కడతల మల్లయ్య, మోడెం చిరంజీవిగౌడ్, దుర్గం తిరుపతి, బోమ్మినేని శ్రీధర్, మన్యం పద్మ, గోగర్ల రాజేశ్, ఉబెదుల్లా, ఎర్రవేణి వెంకటేశ్, బానోత్ అరవింద్, దారావత్ రవీందర్, కొడిపె సంతోశ్, బానోత్ వినోద్, శ్రీకాంత్, గోపాల్, నవీన్, మొుంగు, వెంకటేశ్‌లతో పాటు పలువురు ఉన్నారు.



తిర్యాణి : ఉల్లిపిట్టలో గ్రామస్తులతో కలిసి జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

**• అభివృద్ధిని చూసి ఓటెయండి**

వాంకిడి,నవంబర్ 5: అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీపీ ముండే విములా బాయి కోరారు. ఆదివారం మండలంలోని చిలటి గూడ, కొలంగూడ,చల్పల్ గూడ, రోహిణి గూడ గ్రా మాల్లో ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి కారు కారు గుర్తుపై ఓటు వేసి గెపించాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మడవి రేణుక, బీఆర్ ఎస్ నాయకులు దీపక్ ముండే,పెందోర్ మధుకర్,రోడ్డ శంకర్,మాణిక్ రావు, రహీమ్,అమ్జద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం..**

తిర్యాణి, నవంబర్ 5: మండలంలోని ఉల్లిపిట్ట, జెండాగూడ, దంతన్‌పల్లి, కొలాంగూడ, గోండుగూడ,దేవాయిగూడ తదితర గ్రామాల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు గోడప్రతులు, మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంచుతూ బూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను మరోసారి గెలిపిస్తే తెలంగాణను మరింత అభివృద్ధి చేస్తారన్నారు. కోవ లక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్, ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కోవ పార్వతి, సర్పంచ్‌ల సంఘం జిల్లా, మండలాధ్యక్షులు గుణవంతరావు, బాధిరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, నాయకులు ముత్యం రాజయ్య, శంకరయ్య, కాసం రాజయ్య, గోపాల్,ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలపై అడవి పందుల బీభత్సం

తిర్యాణి, నవంబర్ 5: మండలంలోని పంగిడిమాధర, గిన్నెధరి, మంగీ, సుంగాపూర్,రోంపల్లి,చింతపల్లి, గంభీరావుపేట్, తిర్యాణి, కన్నెపల్లి, మొర్రిగూడ, గోపెర తదితర గ్రామాల్లోని పత్తి పంటలపై అడవి పందులు దాడి చేసి బీభత్సం సృష్టించాయి. ఓవైపు ఆశించిన స్థాయిలో పంట ఏపుగా పెరిగి, పూత,కాత కాసినప్పటికీ సకాలంలో వర్షాలు రాక పంటలు ఎండిపోయే దశకు చేరుకోగా మరోవైపు ఎంతో కొంత చేతికందిన పంటలపై అడవి పందులు దాడి చేసి తీవ్రంగా నష్టపర్చాయన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైందని ఆయా గ్రామాల్లోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా మండలంలో ఇప్పటి వరకు దాదాపు 40 శాతం అడవి పందుల బారిన పడిందని సంబంధిత శాఖ జిల్లా అధికారులు స్పందించి అడవి పందుల కట్టడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వాటి వల్ల నష్ట



తిర్యాణి : చింతపల్లి గ్రామ శివారులో అడవి పందుల ధ్వంసంతో నేలమట్టమైన పత్తిపంట

పోయిన పంటలపై పూర్తి స్థాయి లో సర్వేలు నిర్వహించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# పోటాపోటీగా బీఆర్ఎస్, బీఎస్పీల ప్రచారం

- వారసంతలో గొడవ
- నాలుగు గంటల పాటు ఉద్రిక్తత
- పోలీసుల చొరవతో సద్దు మణిగిన అల్లర్లు

బెజ్జూర్, నవంబర్ 5 : మండల కేంద్రంలో ఆదివారం వారసంతలో బీఆర్ఎస్, బీఎస్పీ ప్రచారాలు నిర్వహించాయి. దీంతో రెండు పార్టీల నాయకులు ప్రచారాలు నిర్వహిస్తూ మండల కేంద్రంలోని వారసంతలోకి వచ్చాయి. ప్రధాన రహదారిపై రెండు పార్టీల నాయకులు పోటా పోటీగా పక్క పక్కనే ప్రచారాలు చేస్తూ అల్లర్లను ఉధృతం చేశారు. అల్లర్లు తీవ్రం కావడంతో ఒక దశలో గొడవలు జరిగే విధంగా పరిస్థితులు మారాయి. దీంతో కౌటాల సీఐ పోలీసు బలగాలతో రంగంలోకి దిగి రెండు పార్టీల నాయకులను, వారి వాహనాలను వేరు చేసేందుకు ప్రయత్నించినా ఎవరూ వినిపించుకోలేదు.



బెజ్జూర్ మండల కేంద్రంలోని వారసంతలో పోటా పోటీగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల నాయకులు

సుమారు నాలుగు గంటలపాటు ప్రచారాలు కొనసాగాయి. చివరికి సాయంత్రం 6.30 గంటలకు ఆయా పార్టీల నాయకులు వెనక్కి తగ్గడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.